# కాశీ చెంబు

సత్యం శంకరమంచి



సోమయాజులుగారు వూళ్ళోకి కబురంపి గంటన్నరయింది. ఇంతవరకూ మనిషిజాడ లేదు కాశీనుంచి తను ఫలానరోజున బయలుదేరి వస్తున్నట్లు ఉత్తరం రాద్దామనుకున్నారు కాని ఈ ముదికాలపు రైళ్ళాయె. అందీఅందని బస్సులాయె. బస్సు దిగాక నాలుగుమైళ్ళు నడకాయె. తీరా అక్కడకు చేరలేకపోతే వాళ్ళంతా మేళతాళాలతో వచ్చివుండటం, తను ఆ సమయానికి అక్కడికి వెళ్ళలేకపోవటం ఇదంతా దేనికి? వూరిబయటికెళ్ళి కబురంపితే శాస్త్రీయంగానూ ఉంటుంది, సులువూను – అనుకున్నారు సోమయాజులుగారు బస్సు దిగేటప్పటికి

పదిదాటింది డొంకలో నడుస్తుంటే వూరిబయట మని షెవడన్నా దొరుకుతాడో లేదో అన్నదే ఆలోచన. పొలిమేర ఇవతల తుమ్మచెట్టుక్రింద నుంచుని చూస్తే దూరంగా గొర్రెల్ని కాచుకుంటున్న రంగడు కన్పించాడు. సోమయాజులుగారు రంగణ్ణి గొంతెత్తి పిలిచాడు. రంగడు అక్కణ్ణుంచే తేరిపార చూచుకుంటూ పరుగెత్తుకొచ్చాడు.

'ఏంది యాజులయ్యగారూ ... మీరేనా!' అన్నాడు అబ్బరంగా చూస్తూ. సోమయాజులుగారి దుబ్బగా పెరిగిన గడ్డం, కాశీలో కొని ధరించిన జామిపిందెలంత రుద్రాక్షమాలలూ రంగడికి కొత్తగా ఉన్నాయి

'ఊళ్ళోకి పోయి మా అబ్బాయిలకి నేను కాశీనుంచి వచ్చానని త్వరగా చెప్పు.' అన్నాడు సోమయాజులుగారు

'అయితే నా గొర్రెల్ని కనిపెట్టుండాలి అయ్యగారూ,' అన్నాడు రంగడు

ఒప్పుకోక తప్పిందికాదు సోమయాజులుగారికి

రంగడు వెళ్ళి రెండుగంటలవుతోంది నెత్తి మాడుతోంది తుమ్మచెట్టు నీడన వొదిగి కూర్చున్నారు సోమయాజులుగారు దాహం వేస్తోంది పక్కనున్న కుంటలో నీళ్ళు తెచ్చుకు తాగుదామనిపించింది గాని కాశీ వెళ్ళొచ్చిన ప్రాణికి ప్రాణం వొప్పింది కాదు తను నెలరోజుల్లో తిరిగివద్దామనుకున్నాడు కాని స్వాములవారు అక్కడే బలవంతాన వుంచుకుని ఉపదేశాలు అవీ పూర్తిచేసేసరికి అర్నెల్లు దాటింది ఊళ్లోకి రాగానే అందర్నీ పలకరిద్దామనీ, కొడుకులు, కోడళ్ళు, మనవలు అంతా చుట్టూముడ్తారనీ అనుకున్న సోమయాజులుగారికి ఆ మండుటెండలో తుమ్మచెట్టుకింద కూర్చోటం దుర్భరంగా వుంది

రంగడు సోమయాజులుగారి పెద్ద కొడుకు రామనాధంకోసం సరాసరి జలజాక్షి ఇంటికి వెళ్ళాడు వాకిట్లో ఉండి పిలిస్తే 'భోజనం చేస్తున్నారు కూర్చో,' అని సమాధానం వచ్చింది లోపల్నించి పులావు గుమాయిస్తోంది. 'యాజులయ్యగారు కాశీనుంచొచ్చి వూరిబైటుండారు, తొందరగా రమ్మనండి' అని ఇంకో అరుపు అరిచి రంగడు సోమయాజులుగారి చిన్నకొడుకు విశ్వనాధంకోసం పేకాట చింతచెట్టు దగ్గిర కెళ్ళాడు అక్కడ రమ్మీ ముమ్మురంగా సాగుతోంది

'అయ్యగారూ,' అన్నాడు విశ్వనాధం వెనగ్గా చేరి

'నేను వేసింది ఆసు, జాకీ కాదు,' అన్నాడు విశ్వనాధం

'మీ నాయనగారు కాశీనుంచొచ్చారు పొలిమేరకాడున్నారు. మిమ్మల్ని రమ్మన్నారు,' అన్నాడు రంగడు

'కలుపు కలుపు .. ఈ ఆట నే కొట్టాలి.' అన్నాడు విశ్వనాధం ఉషారుగ

కాసేపాడి రంగడు గుడ్డ దులుపుకుని

లేస్తూ పెద్దగా అన్నాడు, 'యాజులయ్యగారు పొలిమేరకా దున్నారు, మిమ్మల్ని రమ్మంటున్నారు. నే పోతున్నాను.'

'పొలిమేరదాకా వచ్చినాయన ఇంటికి రాలేడూ?' అన్నాడు పేక కలుపుతున్న మనిషి.

'అదేదో నాకు తెలీదు; నే పోతున్నా.' అన్నాడు రంగడు.

'వస్తున్నా పోరా ... ఈ ఒక్క ఆట కానీ.' అన్నాడు విశ్వనాథం.

ఊరిబయట గొర్రెలు సోమయాజులుగారి మాట వినటంలేదు. వాటిని మళ్ళెయ్యలేక సతమత మవుతున్నారు. పైగా దాహం. కొడుకులు రాకపోతే పోయె, రంగడొచ్చినా బావుండు; ఈ గొర్రెలబాధ తప్పుతుంది అనుకున్నారు సోమయాజులుగారు.

సోమయాజులుగారి ఇంటి వరండాలో చిన్నాపెద్దా అంతా చేరారు. కరణం మున్సబులు పురోహితుడు, అవధాన్లుగారు సమావేశ మైనారు రామనాథం భోజనం చేసి తాంబూలం నములుతూ అప్పుడే అక్కడకు చేరుకున్నాడు విశ్వనాథంకోసం పేకాట చింతచెట్టుదగ్గరికి మళ్ళీ మనిషిని పంపించారు

'కానివ్వండయ్యా! ఒంటిగంట దాటుతోంది పాపం! ఆయన నిన్న ఎప్పుడు భోంచేశాడో ఏమో తెమలండీ త్వరగావెళ్ళి తీసుకొద్దాం, అన్నాడు అవధాన్లుగారు




'నా ఆలస్యం ఏముందండీ! పదండి వెళ్దా,' మన్నాడు రామనాథం పళ్ళు కుట్టుకుంటూ.

'నీ తమ్ముడుకూడా రావద్దాయ్యా?' అన్నాడు కరణం

'వా డెక్కడొస్తాడండీ! మనం వెళ్దాం పదండి,' అన్నాడు రామనాథం.

అప్పుడే వసారాలో కొచ్చిన విశ్వనాథం ఇది విని 'ఆ! నీకే మహా తండ్రి అంటే ప్రేమ! నేను రాకుండా పోతారేం?' అన్నాడు.

'సరే వచ్చావుగదయ్యా. ఇహ బయలుదేరండి,' అంటూ లేచాడు మున్సబు.

'పోవటమంటే పోవట మేటండీ... కాశీనుంచి వచ్చినవాళ్ళని మేళతాళాలతో ఎదురేగి తీసుకురావద్దాండీ?' అన్నాడు అవధాన్లుగారు.

'సరే అయితే పానకాలు మేళానికి కబురెట్టండి' అన్నాడు రామనాధం.

'ఛత్! వెధవ పానకాలు మేళం. మొన్న పెళ్ళిలో గట్టిగా ఒక్క సినిమాపాట వాయించ లేకపోయాడు. వాడిదీ ఒక మేళమే!' అన్నాడు విశ్వనాధం.

'మరయితే ఎవర్ని పిలుస్తామండీ?' అన్నాడు పురోహితుడు.

'కాశింసాహెబు బాండ్ మేళం పెడ్దాం,' అన్నాడు విశ్వనాధం.

'నాన్న కాశీకి పోయొస్తే కాశిం సాహెబు మేళం పెడ్తావా! ఛస్తే వీల్లేదు,' అన్నాడు రామనాధం.

'నేను పానకాలు మేళానికి ప్రాణం పోయినా వొప్పుకోను,' అన్నాడు విశ్వనాధం.

'మరి ఎట్లాగయ్యా! ఏదో ఒక మేళం త్వరగా బయల్దేరండీ,' అని తొందర చేశాడు కరణం.

'కాశింసాయెబు మేళం లాభంలేదండీ,'అన్నాడు రామనాధం

'వెధవ పానకాలు ... వాడి మేళం అసలు కుదర్దండీ,' అన్నాడువిశ్వనాధం.

'మరయితే ఏం చేద్దామయ్యా?' అన్నారు అవధాన్లుగారు.

ఎవరూ మాట్లాడలేదు.

మున్సబుకి ఏం తోచక జనంవైపు చూస్తే అక్కడ చోద్యం చూట్టాని కొచ్చిన సీతాపతి కన్పించాడు.

'ఒరేయ్! సీతాపతీ! నువ్వు సన్నాయి వూత్తావు కదరా!' అనడిగాడు.

'మరండీ .. మరి ...నే విప్పుడిప్పుడే నేర్చుకుంటున్నానండీ ... జంటస్వరాలు దాటేశానండీ ...' అని సిగ్గుపడుతూ చెప్పాడు సీతాపతి.

'ఫరవాలేదులే. పరుగెత్తికెళ్ళి నీ సన్నాయికఱ్ఱ తీసుకురా. డోలు కొట్ట టానికి నీ తమ్ముణ్ణికూడా తీసుకురా. ఇహ లేవందయ్యా లేవండి,' అన్నాడు మున్సబు.

జనమంతా లేచారు - రామనాధం విశ్వనాధం సమాధానాలకోసం చూడ కుండా. ఊరేగింపు బయలుదేరింది. అవధాన్లుగారు వేదం చదువుతూ ముందు నడుస్తున్నారు. సీతాపతికి ఇది మొట్ట మొదటి అపకాశం. వాడు సంబరంతో మెలికలు తిరిగిపోయి వాయిస్తున్నాడు. వాడి అపశృతుల సన్నాయికితోడు, అప ధ్ధర్మంగా డోలుమోస్తున్న ఆ పోరగాడు అడ్డదిడ్డంగా బాదుతున్నాడు. ఆ డోలు బరువు మోయలేక మధ్య మధ్య ఆపే స్తున్నాడు. శృతి లేనేలేదు. జనం గోలే.

పొలిమేర అవతల కకావికలైన గొఱ్ఱెలమంద మధ్య తుమ్మచెట్టు నాను కుని సొమ్మసిలి పడివున్న సోమయా జులుగారు కన్పించారు. ఆయనకు ఈ మేళం, జనంగోల ఇవేవీ విన్పించలేదు. కాసిని చన్నీళ్ళు కాళ్ళమీద, మొహం మీద పడ్డప్పుడు తెలివొచ్చింది. కొడు

సంగతే పట్టించుకోలేదు. మధ్య
్య మనవలు మాత్రం వస్తూపోతూ
తయ్యా' అని వెళ్ళిపోతున్నారు.
భైరవ సమారాధాన సంగతి ఎవరూ
ంచుకోలేదు. కరణం, అవధాన్లు
హా, పూజారీ వచ్చి ఏర్పాట్లు చేస్తు
రు. కరణం వూరకుక్క నొక
్న తీసుకొచ్చాడు. అప్పుడే వచ్చిన
కొడుకు దాన్ని చూసి చీదరించు
్నడు. ఆ కుక్కకి స్నానం చేయించా
్నరు. కోడళ్లు ఛస్తే ఆపని చెయ్య
్నారు. సోమయాజులుగారు తనే
్నం చేయించి వొళ్ళు తుడిచి బొట్లు
ాడు. భక్తితో పూజ చేసి మెళ్ళో
ులదండ వేసి ఆ కుక్కముందు
ుల పడ్డారు. కొడుకులూ కోడళ్ళూ
్యం చూస్తూ నుంచున్నారు. పిల్లలు
య్యతోపాటు బోర్లా పడుకున్నారు.
మధ్యాహ్నం ఊరంతకీ సమారాధన
ెయ్యాలన్నారు సోమయాజులుగారు.
దుకు ఊరంతా...' నీళ్ళు నమిలాడు
ానాథం. 'వంటెవరు చేస్తారు ?'
ుకున్నాడు విశ్వనాథం. సోమ
జులుగారి ముఖం చిన్నబోయింది.
చూసిన కరణం 'వంట కేముం
ి ! మనిషిని పెట్టిస్తాను...ఏవయ్యా
ానాథం ... నాయనగారు కాశీసమా
న చేస్తామంటే అట్లా నీరసంగా
ే ఎట్లాగయ్యా... ఏవండీ సోమ
జులుగారూ ! వూళ్ళోకి వెళ్ళి చెప్పి

రామా ? తీరా వాళ్ళు పొయ్యిలు రాజేస కున్నాక మనం వెళ్ళి చెప్తే అందవే లేదు. ఏవంటారు ?' అన్నాడు.

'సరే వెళ్ళిరండి,' అన్నాడు సోమ యాజులుగారు.


'రండయ్యా' అని ఆ పుత్రద్వయాన్ని వెంటబెట్టుకుని వూళ్ళో కెళ్ళాడు కరణం

ఒంటిగంటయిపోయింది. వంటలు తయారయ్యాయి. జనం వచ్చి కూర్చుంటు న్నారు. ఒక పక్కనుంచి విస్తళ్ళు వేస్తున్నారు. వడ్డనలు మొదలు పెట్టారు. సోమయాజులుగారి అనుష్ఠానం ముగియ టమే తరువాయి. సోమయాజులుగారు పూజ ముగించుకుని పందిట్లోకి వచ్చారు. వంగపండు పట్టుతాపితా కట్టుకుని ఒంటి నిండా విభూతి రేఖలతో, రుద్రాక్షమాల లతో పరమ మహేశ్వరుడులా ఉన్నారు. కొడుకులు సాయం రాకపోయినా, కరణం భారం తనపైన వేసుకుని కార్యం నిర్వహిస్తున్నాడని సంతోషించా రాయన.

'సోమయాజులుగారూ ! ఇక మా ఆలస్యంలేదు. మీరు గంగ తెచ్చి ఔపోసన వేస్తే, ఇక భోజనాలు చెయ్య డమే...' అన్నాడు కరణం ముఖం తుడుచుకుంటూ.

'వచ్చె' అంటూ కాశీనుంచి తెచ్చిన గంగకోసం లోపలి కెళ్ళారు సోమయా జులుగారు.

కాశీచెంబు దేవుడిదగ్గర లేదు తనకు



అక్కడే పెట్టినట్టు జ్ఞాపకం. చుట్టూ అంతా వెతికారు. ఎక్కడా కన్పించలేదు. ఆ గదంతా గాలించారు... దొరకలేదు. పావుగంటయిపోయింది. బయట వడ్డనలయిపోయాయి. జనం తొందరపడుతున్నారు. కరణం మూడుసార్లు వచ్చి వెళ్ళాడు. సోమయాజులుగారికి అదుర్దా ఎక్కువైంది. తీసిన సామాన్లే మళ్ళీ తీసి వెతికారు...లేదు......కాశీచెంబు లేదు... తన కక్కడే పెట్టినట్లు బాగా జ్ఞాపకం. గబగబా పక్కగదిలో కెళ్ళి కాశీనుంచి తీసుకొచ్చిన మూట విప్పారు. తను అందులో పెట్టలేదు. మరయితే ఎక్కడ పెట్టినట్టూ? చిన్నమూటలు, పెద్దమూటలు అన్నీ విప్పారు. రుద్రాక్ష మాలలు, శాలువలు, అంగోస్త్రాలు, విభూతిపండ్లు...కాశీచెంబు లేదు.

బయట జనం అరుస్తున్నారు, 'కాశీ తీర్థ మేదయ్యా! ఇంకా ఎంత ఆలస్యం...'

సోమయాజులుగారి తల తిరిగిపోయింది.' కాశీచెం బెక్కడ...ఎక్క... ఇంత సమారాధన వృథా పోవలసిందేనా... నా కాశీయాత్ర ఇంతేనా..

కరణం ఆదుర్దాగా మళ్ళా వచ్చాడు. సోమయాజులుగారు పిచ్చి వాడిలా గుడ్లప్పగించి చూశారు. 'దొరకలే.. దొరుకుతుంది...' అన్నారు గొణుక్కుంటున్న

ట్లుగా. అదిగో అల్మైరా... బీరువా... బట్టలమూటలు... గూళ్ళు. బిందెలు. గిన్నెలు. చెంబులు అన్నీ కెలుకుతున్నారు. విసిరేస్తున్నారు. కాశీచెంబు లేదు. గబగబా పెద్దకొడుకు గదిలోకి పరుగెత్తారు. అక్కడ బీరువాలో, పెట్టెలు సామాన్లు లాగిపారేస్తున్నారు. అక్కడ చీరలు... ధోవతులు...వెండి గిన్నెలు, కొన్ని రూపాయినోట్లు, చిల్లర డబ్బులు, కొన్ని ఫొటోలు... ఒక్క రెప్పపాటు చూశారు సోమయాజులు గారు. ఒళ్ళు ఝల్లుమంది. ఆ ఫొటోలో తన పెద్ద కొడుకు రామనాథం అతని మీదకు వొంగిఉన్న జలజాక్షి.

'దొరికినట్టేనా?' గుమ్మంలో కరణం.

పందిట్లో జనం కేకలు

'ఒక్క నిముషం' అంటూ సోమయాజులుగారు పిచ్చిగా వసారాలోకి పరుగెత్తారు. అక్కడంతా కలయచూసి చిన్నకొడుకు గదిలోనికి వెళ్ళారు. అక్కడ పెట్టెలో, ఖోషాణాల్లో, మంచాలకింద, బస్తాలచాటున. లేదు లేదు... బీరువాలో...గప్పున వాసన, చేతికందినవి. లాగిపారేస్తున్నాడు. బట్టలు... బొమ్మలు...చెయ్యి చటుకున ఆగిపోయింది. తేరిపార చూశారు. అవి చీట్లపేక దొంతులు, రెండు సారా సీసాలు. బయట జనం గోల. అయ్యా భోజనాలకి కూర్చోండి. నమః పార్వతీ పతే...నెయ్యి...కూర అందుకోండి...

సోమయాజులుగారు కుప్ప కూలిపోయారు. రెండు. చేతుల్లో రెండు వస్తువు లున్నాయి. చూస్తే ఒకచేత్తో ఫొటో, రెండో చేతితో చీట్లపేక దొంతీ, సారాసీసా. వాటి నక్కడే వొదిలేసి చెంగున లేచి దొడ్డిగుమ్మంలోంచి బయటపడ్డారు సోమయాజులుగారు. ఆదరాబాదరా పోతున్న సోమయాజులు గార్ని చూసి, పొలిమేరల్లో గొర్రెలు కాచుకుంటున్న రంగడు 'యాడికం డోయ్?' అన్నాడు. సోమయాజులుగారు తనకు తాను చెప్పుకుంటున్న మాటల్లో 'కాశీకి' అన్న దొక్కటే రంగడికి తెలిసింది

